వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 260

మంగళవారం | 23 ఏప్రిల్ 2024 | పేజీలు : 08 | వెల రూ. 5


## ఘనంగా హనుమాన్ శోభాయాత్ర





8లో..

# బండ్ పై భౌ..భౌ..

- వాకర్లకు కుక్కల బెడద
- భద్రకాళి బండ్‌లో విచ్చలవిడిగా సంచారం
- భయాందోళనకు గురవుతున్న జనం
- బల్దియాకు సమాచారమిచ్చినా స్పందించని వైనం
- చేతులెత్తేసిన నిర్వాహకులు







సంపూర్ణ ఆరోగ్యం కోసం తెల్లవారుజామునే వాకింగ్ చేసేందుకు భద్రకాళి బండ్ కు పోతే కుక్కలు వెంటబడుతున్నాయి. ఒకటి కాదు..రెండు కాదు గుంపులు గుంపులుగా సంచరిస్తూ వాకర్లను పరుగులు పెట్టిస్తున్నాయి. నిత్యం భద్రకాళి బండ్ లోనే సంచరిస్తూ ఉదయం వచ్చే వాకర్లతోపాటు సందర్శకులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. చిన్నా, పెద్ద, స్త్రీ, పురుష బేధం లేకుండా దాడులకు పాల్పడుతున్నాయి. వినోదం కోసం వచ్చిన వారికి విషాదం మిగులుతోంది. బండ్ లో విచ్చల విడిగా సంచరిస్తున్న కుక్కలను అదుపు చేయాలంటూ బల్దియా అధికారులకు సమాచారం ఇచ్చినా వారు పట్టించుకోవడంలేదని నిర్వాహకులు వాపోతున్నారు. కుక్కల భయానికి సందర్శకులు కూడా బండ్ కు వచ్చేందుకు జంకుతున్నారంటున్నారు. ఈ విషయంలో గ్రేటర్ అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని వాకర్లు, సందర్శకులు కోరుతున్నారు. - వరంగల్ వాయిస్, వరంగల్

వివరాలు 2లో..



8లో

## ఘనంగా లలితా త్రిపుర సుందరీ దేవి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం

## మోడీది భాస్మాసుర హస్తం

భారత విద్యారంగం సర్వనాశనం

పేదలను విద్యకు దూరం చేసే కుట్ర

బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలి

కేయూలో జరిగిన సదస్సులో ఆకునూరు మురళి




2లో..



8లో

## మానుకోట బీఆర్ఎస్‌లో వర్గపోరు

ఎన్నికల సన్నాహక సమావేశంలో బయటపడ్డ విబేధాలు

హాట్ టాపిక్‌గా మారిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ వ్యాఖ్యలు

# బండ్ పై భౌ.. భౌ







- వాకర్లకు కుక్కల బెడద
- భద్రకాళి బండ్‌లో విచ్చలవిడిగా సంచారం
- భయాందోళనకు గురవుతున్న జనం
- బల్దియాకు సమాచారమిచ్చినా స్పందించని వైనం
- చేతులెత్తేసిన నిర్వాహకులు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** సాయంత్రం వేళ సరదాగా గడుపుదామని పిల్లా, పాపలతో నగరంలోని బండ్ కు పోతే విషాదం చోటుచేసుకుంటుంది. ఆహ్లాదం పంచే భద్రకాళి బండ్ కుక్కలకు నిలయంగా మారింది. ఏదైనా కొనుగోలు చేసేందుకు వెళ్లే చిన్నారులు, మహిళలపై దాడులకు పాల్పడుతున్నాయి. గుంపులు, గుంపులుగా తిరుగుతున్న కుక్కల బెడద రోజు రోజుకూ పెరుగుతున్నా వరంగల్ మహా నగర పాలక సంస్థ అధికారులు స్పందించడంలేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. విచ్చల విడిగా కుక్కలు సంచరించడంతో వాకర్లు, సందర్శకులు భయాందోళనకు గురవుతున్నారు. పవుసంవర్ధక శాఖ, గ్రేటర్ వరంగల్, బండ్ నిర్వాహకుల సమన్వయంతో కుక్కల బెడదపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని వాకర్లు, సందర్శకులు కోరుతున్నారు.

### స్పందించని బల్దియా..

బండ్ పై కుక్కలు విచ్చల విడిగా సంచరిస్తున్న విషయాన్ని బల్దియా అధికారులకు తెలిపినప్పటికీ పట్టించుకోవడం లేదని నిర్వాహకులు వాపోతున్నారు. ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదు చేసినట్లు వారు ప్రకటిస్తున్నారు. ఎప్పుడు ఫిర్యాదు చేసినా చేద్దాం..చూద్దాం అంటూ దాటవేస్తున్నారంటున్నారు. దీంతో చేసేదేమీ లేక చేతులెత్తేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కుక్కలను అరికట్టేందుకు గ్రేటర్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేకుంటే బండ్ పై వాకర్లు, సందర్శకులకంటే కుక్కల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# మోడీది భాస్మాసుర హస్తం

## భారత విద్యారంగం సర్వనాశనం

## పేదలను విద్యకు దూరం చేసే కుట్ర

## బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలి

## కేయూలో జరిగిన సదస్సులో ఆకునూరు మురళి

**వరంగల్ వాయిస్, కేయూ :** దేశంలో దళిత, గిరిజన, బడుగు, బలహీన, అట్టడుగు పేదలకు ఉన్నత చదువులు అందిస్తున్న విద్యాసంస్థలను మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, ఆయన భాస్మసుర హస్తం ప్రయోగించడంతో భారతీయ విద్యా రంగం పూర్తిగా భస్మం అవుతోందని మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి ఆరోపించారు. మంగళవారం కాకతీయ యూనివర్సిటీలోని కామర్స్ సెమినార్ హాల్లో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో 'నూతన జాతీయ విద్యా విధానం-2020, విద్యార్థులపై దాని ప్రభావం, పర్యవసనాలు'అనే అంశంపై కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య వ్యక్తలుగా విచ్చేసిన ఆకునూరి మురళి మాట్లాడుతూ దేశంలో 10 సంవత్సరాల నరేంద్ర మోడీ ఆదాని, అంబానీ, నీరవ్ మోడి, విజయ్ మాల్యా లాంటి పెట్టుబడిదారులకు సేవ చేస్తూ తరించడమే సరిపోయిందని దుయ్య బట్టారు. దేశ ప్రజలకు, విద్యార్థి, యువతకు విద్య, ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు కల్పించే విషయాన్ని గాలికి వదిలేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతి సంపదను ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని, అంబానీలకు కారు చౌకగా అమ్మడం, ఎలక్ట్రోల్ బాండ్ల రూపంలో పెట్టుబడిదారి వర్గాలు ఇచ్చే డబ్బుతో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, ఎంపీలను కొనడం, అప్రజాస్వామికంగా స్థానిక ప్రభుత్వాలను కూల్చడం మాత్రమే చేశారని తీవ్రంగా దుయ్యబట్టారు. మోదీ అచ్చేదిన్, భారత్ వికాస్, సబ్ కా సాత్ కేవలం మాటల గారడీలకే పరిమితమైందన్నారు. దేశంలో 11 లక్షల బడులు ఉంటే పీఎంసీ పథకం ద్వారా సంవత్సరానికి 14 వేల బడులను మాత్రమే అభివృద్ధి చేస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. దేశంలోని విద్యావేత్తలు, మేధావుల అభిప్రాయాలు తీసుకోకుండా, కనీసం వారితో పూర్తిస్థాయిలో చర్చించకుండానే నూతన జాతీయ విద్యా విధానం-2020ని తీసుకురావడంలో దాగి ఉన్న అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. పాఠ్యపుస్తకాల్లో లౌకిక, ప్రజాస్వామ్య, సోషలిస్ట్ భావాలను తీసివేసి, అశాస్త్రీయ, మూఢత్వ భావాలను ప్రవేశపెట్టి విద్యార్థుల మెదళ్లను విషతుల్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కులం, మతం లేని భారతదేశ నిర్మాణానికి పౌరులంతా ప్రశ్నించే తత్వాన్ని, ప్రజాస్వామిక లక్షణాలను, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ పి.లక్ష్మీనారాయణ, ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ పద్మజాషా మాట్లాడుతూ మోడీ ప్రభుత్వానికి విద్య రంగ అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉంటే బడ్జెట్ లో 10 శాతం నిధులు విద్యకు కేటాయించేదని, కానీ గత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి కేవలం 2.5 శాతం నిధులు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నదని, దీనిని బట్టే ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతున్నదని విమర్శించారు. దేశంలోని ప్రభుత్వ విద్యా సంస్థలు, విశ్వవిద్యాలయాలు నిధులు లేక టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీకి నోచుకోక, నాణ్యమైన పరిశోధనలు, ప్రమాణాలు లేక కూనరిల్లుతున్నాయని అన్నారు. భారతదేశాన్ని తిరోగమనంలోకి తీసుకువెళ్లే నూతన జాతీయ విద్యా విధానం-2020 ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల్లో సామాజిక స్పృహ, బాధ్యతను పెంపొందించే పాఠ్యాంశాలు రూపొందించాలని, విద్యార్థులందరికీ ఉచిత నాణ్యమైన సమానమైన విద్యా విధానాన్ని అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, డాక్టర్ పి.జగదీశ్వర్, తెలంగాణ డెమోక్రటిక్ ఫోరం రాష్ట్ర నాయకులు డాక్టర్ పృథ్వి, పీడీఎస్ యూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్, సోషల్ ఆక్టివిస్ట్ ఖలేదా ఫర్వీన్, ప్రముఖ రచయిత సైబాబా, పీడీఎస్ యూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, యూఎస్ ఎఫ్ ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు రాజేష్, పీడీఎస్ యూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నరసింహరావు, బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ కేయూ అధ్యక్షులు శివ, విద్యార్థి సంఘాల నాయకులు రంజిత్, మహేష్, పృథ్వి, గణేష్, అశోక్, అనూష, సంస్కృతి, లక్ష్మి, శ్వేత, కావేరి తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్లకు మరో రెండు రోజులే గడువు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** నామినేషన్ల గడువుకు మరో రెండు రోజులే గడువు ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు తమ నామినేషన్లు వేసేందుకు ముందుకు వస్తున్నారు. ఇప్పటికే వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులతోపాటు స్వతంత్ర అభ్యర్థులు భారీ సంఖ్యలో నామినేషన్ వేశారు. మంగళవారం వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఏడుగురు అభ్యర్థులు తొమ్మిది నామినేషన్లు దాఖలు చేశారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానకి బీఆర్ ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎంపి మాలోతు కవిత నామినేషన్ వేశారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి విదుతలై చిరుథాయ్ గల్ కచ్చి పార్టీ అభ్యర్థిగా మచ్చా దేవేందర్, స్వతంత్ర అభ్యర్థి ఇల్లందుల శోబన్ బాబు చెరి రెండు నామినేషన్లు దాఖలు చేశారు. అదే విధంగా ఇండిపెండెంట్ అభ్యర్థులుగా పోగుల అశోక్, పోతరాజు నరసింహరాజు, కుమ్మరి కన్నయ్య, కొంగర అనిల్ కుమార్, చిలుముల్ల సుజాత నామ పత్రాలను దాఖలు చేశారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి సిట్టింట్ ఎంపీ కవితతో పాటు స్వతంత్ర అభ్యర్థిరగా బానోత్ ప్రేమ్ లాల్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు నామినేషన్లు దాఖలు చేశారు.









# జన జాతర సభను జయప్రదం చేద్దాం

## మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఓరుగల్లులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్న జన జాతర సభను జయప్రదం చేద్దామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు పిలుపునిచ్చారు. సీఎం హెూదాలో మొదటిసారి ఓరుగల్లుకు వస్తున్న రేవంత్ రెడ్డికి ఘనస్వాగతం పలుకుదామన్నారు. వర్ధన్నపేట నియోజక వర్గ ప్రజలు స్వచ్ఛందంగా సభలో పాల్గొంటారని ఆయే వెల్లడించారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, మెట్టుగుట్ట ఆలయ చైర్మన్ పైడిపాల రఘుచందర్, కాజీపేట మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా, మండల, డివిజన్ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అరూరిని భారీ మెజార్టీతో గెలిపించాలి

## బీజేపీ నేత పెసరు విజయచందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** రాబోయే వరంగల్ పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంగళవారం పరకాల రూరల్ మండలం హైబత్ పల్లి గ్రామంలోని 9వ బూత్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత 10 సంవత్సరాలుగా బీజేపీ ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను వివరిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, హుజురాబాద్ నియోజకవర్గం ప్రభారి డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి ఓటరు మహాశయులను కోరారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు దయ్యాల దేవరాజ్, కాసగుని లింగయ్య, లడే పరమేష్, ముష్కి భగత్, ఎండీ.శైలాని, మూసపూరి రంజిత్, కాసగోని సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ మహాసభ వరంగల్ అర్బన్ జిల్లా యువత ఉపాధ్యక్షుడిగా శీలం దినేష్ కుమార్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ ముదిరాజ్ మహాసభ వరంగల్ అర్బన్ జిల్లా యువత ఉపాధ్యక్షుడిగా శీలం దినేష్ కుమార్ ను నియమించినట్లు తెలంగాణ ముదిరాజ్ మహాసభ వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు బయ్యా స్వామి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ కార్యాలయంలో వరంగల్ అర్బన్ ప్రధాన కార్యదర్శి పులి రాజనీకాంత్, అర్బన్ యువత అధ్యక్షుడు దువ్వ నవీన్, నియామక పత్రాన్నిఅందజేశారు. ఈ సందర్భంగా బయ్యా స్వామి మాట్లాడుతూ ముదిరాజుల అభ్యున్నతికి, సంక్షేమానికి, సామాజిక ఆర్థిక, రాజకీయ రంగాలలో, పురోభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా శీలం దినేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లబోయిన్ అశోక్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బండి సారంగపాణి, ముదిరాజ్ రాష్ట్ర నాయకులు పిట్టల కుమారుస్వామి, హనుమకొండ జిల్లా మాజీ డైరెక్టర్ పెద్దమ్మ నర్సింహారాములు, హసన్ పర్తి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శీలం పృథ్వీరాజ్, మాజీ అధ్యక్షుడు శీలం సారయ్య, పెద్దమ్మ భిక్షపతిలకు ధన్యవాదాలు తెలిపారు.

# వృద్ధురాలి ఆకలి తీర్చిన హెడ్ కానిస్టేబుల్ జయరాజు



**వరంగల్ వాయిస్, మడికొండ :** కాజీపేట పట్టణం, మడికొండ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న జయరాజు మడికొండ చౌరస్తాలోని ముత్తూట్ ఫైనాన్స్ ఆఫీస్ వద్ద ఓ అనాధ వృద్ధురాలు బిక్షాటన చేస్తూ ఉండగా అక్కడే ఉన్నహెడ్ కానిస్టేబుల్ జయరాజు ఆమెని చూసి చలించిపోయి వృద్ధురాలికి ఆహారం అందించి తన ఆకలిని తీర్చాడు. అక్కడే ఉన్నపలువురు జయరాజును ప్రశంసించారు. ఏదో విధంగా సమాజానికి, ప్రజలకు తోడు నీడ లేని ఇలాంటి వృద్ధులకు సేవ చేయడం తనకు ఆనందాన్ని కలిగిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయంగా నిరుపేదలకు, వృద్ధులకు, సమాజం పట్ల సేవాభావం పెంపొందించుకోవాలని జయరాజు తెలిపారు.

# బీజేపీని ఓడిస్తాం.. కాంగ్రెస్‌ను గెలిపిస్తాం

## సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కళ్లపల్లి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు, మోడీ నుంచి ప్రజలకు ఎదురవుతున్న ప్రమాదాన్ని నిలువరించేందుకే సీపీఐ పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం హనుమకొండ బాల సముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయానికి కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంటు ఎన్నికల ఇంచార్జి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డితో కలిసి కడియం శ్రీహరి విచ్చేశారు. ఈ సందర్భంగా పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని సీపీఐ జిల్లా, మండల కార్యదర్శులు, ముఖ్య నాయకులతో సమావేశమై మే 13న జరిగే వరంగల్ లోక్ సభ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యకు మద్దతు ఇవ్వాలని వారు కోరారు. అనంతరం సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యవస్థలను మోడీ తన గుప్పిట్లో పెట్టుకుని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలను కూలగొట్టి ప్రజల తీర్పును అపహాస్యం చేశారని అన్నారు. మరోవైపు ఐక్యంగా ఉన్న దేశ ప్రజల మధ్య కులాలు, మతాల పేరుతో చిచ్చు పెట్టి రాజ్యాంగం స్థానంలో మను ధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తున్నారని అన్నారు. గడిచిన పదేళ్లలో బీజేపీ పాలిత రాష్ట్రాలలో ముస్లిం, క్రిస్టియన్ లను దూషిస్తూ మసీదులు, చర్చిలను కూలగొడుతూ, మహిళలపై అత్యాచారాలకు, దళితులు,గిరిజనులపై దాడులకు పాల్పడ్డారని విమర్శించారు. దేశంలో కులగణన చేయకుండా బీసీలను సైతం అణిచివేశారని, పేదలకు సరైన విద్య, వైద్యం అందించకండా, వారి బతుకులు బాగు చేయాలనే ఆలోచన లేకుండా మతతత్వ చిచ్చు పెట్టి పబ్బం గడుపుకుంటున్నారని దుయ్యబట్టారు. చివరకు మీడియాను గుప్పిట్లో పెట్టుకుని విపరీతంగా దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఇది ప్రమాదకర నియంతృత్వానికి దారి తీస్తుందని, చివరకు శాశ్వత ప్రధానిగా మోడీ ప్రకటించుకున్నా ఆశ్చర్యం లేదన్నారు. అయినప్పటికీ వామపక్ష, అంబేద్కర్ భావజాలం దేశంలో ఉన్నందునే ఇంకా ప్రజాస్వామ్యం మనుగడలో ఉందన్నారు. దేశంలో పరిణామాలను గమనించి రాష్ట్రంలో ఒక్క స్థానం ఇవ్వకున్నా ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చేందుకు ముందుకు వచ్చిన సీపీఐకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికలలో సంపూర్ణ సహకారం అందించేందుకు సిద్దంగా ఉన్నామని, వరంగల్ పార్లమెంటు ఎన్నికలలో ఖచ్చితంగా బీజేపీ, బీఆర్ఎస్ ను ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను గెలిపిస్తామని చెప్పారు. దేశంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజలను రోడ్డు పాలు చేస్తుందని అన్నారు. ముఖ్యంగా పేదలు, దళితులు, గిరిజనులు,బీసీలు, మైనారిటీల వ్యతిరేక పార్టీగా బీజేపీ మారిందని, అలాంటి బీజేపీ ని ఖచ్చితంగా ఓడించి తీరుతామని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.విజయ సారథి, జిల్లా కార్యదర్శులు కర్రె భిక్షపతి, మేకల రవి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి, కె.రాజ్ కుమార్, రాష్ట్ర నాయకులు టి.విశ్వేశ్వర రావు, ఎస్కె బాష్ మియా, మద్దెల ఎల్లేష్, ఆదరి శ్రీనివాస్, మంద సదాలక్ష్మి, మోటపలుకుల రమేష్, కె.సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# కరపత్రాల ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** పట్టణంలోని నర్సంపేట రోడ్డులో గల హనుమాన్ హిల్స్ (దేవుని గుట్ట) మీద ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి గుట్టపై చేపట్టే ఆలయ నిర్మాణం, హనుమాన్ విగ్రహం తదితర ప్రతిపాదిత పనులకు సంబంధించిన కరపత్రాలను ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్దన్, 16వ వార్డు కౌన్సిలర్ బానోత్ పద్మ సీతారాం నాయక్, ఎడ్ల వేణుమాధవ్, ఎడ్ల రమేష్, మంగళంపెల్లి కన్న, గోగుల రాజు, అంబాల శివకుమార్, దేవాలయ ట్రస్టు కాశెట్టి లక్ష్మణ్, అనుమాల వెంకటేశ్వర్లు, లక్ష్మి నారాయణ, గోపాల్ గిలాడా, జంగాల మంగపతిరావు, మాధవపెద్ధి వెంకట్ రెడ్డి, అంగోత్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పాలనలో గిరిజన తండాల అభివృద్ధి

## మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మంగళవారం ఎల్లూరు స్టేషన్, నర్సనగర్, బిక్కోజీ నాయక్ తండా గ్రామాలలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చింది. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వరంగల్ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యం

## బీజేపీ అరాచక పాలనను అంతమొందించాలి

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** దేశంలో అరాచక పాలన పోవాలంటే రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముందుకు సాగాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రంలోని ఎస్ వీ కే కే ఫంక్షన్ హాల్ లో మంగళవారం మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఓబీసీ జాతీయ కోఆర్డినేటర్ కత్తి వెంకటస్వామితో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందన్నారు. భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధికి అధిక నిధులు తీసుకువచ్చి అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. మే 13న జరిగే ఎంపీ ఎన్నికల్లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పార్టీ ప్రజా ప్రతినిధులు, సమిష్టిగా పనిచేసే లక్ష మెజార్టీ వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. దేశంలో బీజేపీ అరాచక పాలనను అంతమొందించి, దేశ ప్రజలకు సంక్షేమ పాలన అందాలంటే కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మేనిఫెస్టో అమలు పార్లమెంట్ ఎన్నికల తర్వాత పూర్తిస్థాయిలో ప్రజలకు అందుతాయన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, మాజీ ఎంపీపీ బాసని చంద్రప్రకాష్, మండల అధికార ప్రతినిధి చిందం రవి, గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల రైపాల్, మాజీ సర్పంచులు అబ్బు ప్రకాష్ రెడ్డి, రేణిగుంట్ల సదయ్య, జిన్నా రాజేందర్, సామల మధుసూదన్, భాషని శాంతా రవి, మాజీ ఎంపీటీసీ కొమ్ముల భాస్కర్, మాజీ ఏఎంసీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు మారేపల్లి రవీందర్, వరదరాజు, వైనాల కుమారస్వామి, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యలు వద్దు.. జీవితం ముద్దు

## ఆత్మహత్య నివారణ కమిటీ చైర్మన్ పరికిపండ్ల అశోక్

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** ఇంటర్ పరీక్ష ఫలితాలు విడుదల వెలువడుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఏ విద్యార్థి పరీక్షా ఫలితాలు తారుమారైనా కూడా తాత్కాలికమైన ఫలితాలు గురించి శాశ్వత జీవితానికి దూరం కావద్దని, పరీక్ష ఫలితాలు జీవితం కాదని జీవితంలో భాగం మాత్రమేనని, మీ తొందర పాటు నిర్ణయాలతో తల్లిదండ్రులకు ఆత్మఘోషను బహుమతిగా ఇవ్వొద్దని ఆత్మహత్య నివారణ కమిటీ చైర్మన్, సైకాలజిస్ట్ ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఒక ప్రకటన విడుదల చేశారు. బుధవారం ఇంటర్ పరీక్షలు వెలవడనున్న సందర్భాన్ని పురస్కరించుకొని లక్షలాదిమంది విద్యార్థులు, రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పరీక్ష ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారని తల్లిదండ్రుల అత్యాశ, పక్కవారిని చూసి కంపారిజన్ చేయడం వంటి కారణాలతో తమకు తాము తక్కువగా ఊహించుకొని, ఆత్మ న్యూనతతో, అనుకున్న ఫలితాలు సాధించని క్రమంలో తాత్కాలిక ఆవేశానికి లోనై ఆత్మహత్యలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా పిల్లలను గమనిస్తూ ఉండాలని కోరారు. మనిషి జీవితం అనేది అనుకోకుండా దొరికిన అద్భుతమైన వరమని పూర్తి జీవితాన్ని కష్టసుఖాలకైన ఓర్చుకొని ఆస్వాదించ లేనివాడు మనిషిగా పుట్టడం వ్యర్థమని, మరణం జీవితం కాదని స్వేచ్ఛగా పూర్తి జీవితాన్ని గడిపే అవకాశం హక్కు ఉందని దీన్నే ప్రకృతి ధర్మం అంటారని, హై స్కూలు లెవెల్ లోఇంగ్లీషులో సబ్జెక్టులో ఫెయిల్ అయిన ప్రముఖ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ జీవిత చరిత్రను ఏదైతే ఇంగ్లీష్ సబ్జెక్టులో ఫెయిల్ అయినాడు అదే సబ్జెక్టులో ఒక పాఠంగా రావడం ప్రతి విద్యార్థి గుర్తుకు తెచ్చుకోవాలని కోరారు. కరెంటు బల్బును



కనిపెట్టిన థామస్ అల్వా ఎడిసన్ అనేక వేలసార్లు ప్రయత్నించి ఓడిపోయాడని పట్టు వదలను విక్రమార్కుడిగా కడకు విజయం సాధించిన సందర్భంలో తనను ఇంటర్వ్యూ చేసిన పత్రికా ప్రతినిధితో అన్న మాటలు"ఇన్నిసార్లు నేను ఎన్ని రకాలుగా బల్బు వెలగదో కనుక్కున్నానని" చెప్పడం గుర్తుంచుకోవాలన్నారు. దురదృష్టవశాత్తు ప్రపంచంలో మనిషి ఒక్కడే ఆత్మహత్యలు చేసుకునే స్థాయికి దిగజాడం సిగ్గుపడాల్సిన విషయమని తెలిపారు. ఏది ఏమైనా బతికి సాధించాలి, అరుదైన జీవితాన్ని అర్థరహితం చేసుకోవద్దని , మార్కులు తాత్కాలికం జీవితం శాశ్వతం అని, పరీక్షలు తప్పితే మళ్లీ రాసుకొని పాస్ కావచ్చని ఒకసారి జీవితాన్ని కోల్పోతే మరలా పొందలేమన్నారు. ఆత్మహత్యలు చేసుకోవద్దని ప్రతి ఒక్కరిని కోరుతున్నానని ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్, సైకాలజీస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ అశోక్ పరికిపండ్ల ప్రతి ఒక్క విద్యార్థిని కోరారు.

## బీజేపీలోకి చేరికలు



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో ఏకాంతం గౌడ్ అధ్యక్షతన పర్వతగిరి మండలం పర్వతగిరి, దౌలత్ నగర్,నారాయణపురం, వడ్లకొండ, కొంకపాక, చింతనెక్కొండ, ఏనుగల్లు, చేరుకొమ్ము తండా, కల్లెడ, మడెత్తుల తండా నుంచి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ గెలుపు కోసం పెద్ద ఎత్తున బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుంచి బీజేపీలో చేరారు. ఈ మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పార్లిమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ , మాజీ శాసన సభ్యుడు, బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ విచ్చేసి చేరిన వారికి బీజేపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యుడు వన్నాల శ్రీరాములు, రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు మల్లాడి తిరుపతి రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ ముత్తిరెడ్డి కేశవ రెడ్డి, రాష్ట్ర ఎస్టీ మోర్చా కార్యవర్గ సభ్యుడు వినోద్, తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

## న్యూ లయోలాలో గ్రాడ్యుయేషన్ డే




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని కుమార్ పల్లి న్యూ లయోలా హై స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే సెలెబ్రేషన్స్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉతీర్ణత పొందిన విద్యార్థులకు కానవొకేషన్ సర్టిఫికెట్ అందించారు. పిల్లలలో ఉన్న ప్రతిభని వెలికితీయరం కోసం కృషి చేస్తున్నామని కరెస్పాండంట్ తాడిశెట్టి క్రాంతి కుమార్, తాడిశెట్టి కార్తీక్ తెలిపారు. అతి తక్కువ ఫీజు లో విద్యని అందిస్తున్నామని, డిస్నీ లెర్నింగ్ , ఎంబెడ్ గ్రూప్స్, హెూలీఫైత్ ఇంటెర్నేషనల్స్, బచ్పాన్ లాంటి అప్లికేషన్స్ కర్రికళుమ్ తో విద్యని ఇస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉపాధ్యాయినీలు , తల్లితండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా ఓదెల ప్రవీణ్ కుమార్




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఓబీసీ మోర్చా హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఓదెల ప్రవీణ్ కుమార్ ను నియమిస్తూ హనుమకొండ జిల్లా బీజేపీ అధ్యక్షురాలు రావు పద్మ, హనుమకొండ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు బెజ్జంకి పూర్ణ చారి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఓదెల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నాపైన నమ్మకంతో ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు హనుమకొండ జిల్లా బీజేపీ అధ్యక్షురాలు రావు పద్మ, హనుమకొండ జిల్లా ఓబీసీ మోర్చా అద్యక్షుడు బెజ్జంకి పూర్ణ చారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అలాగే నా నియమానికి సహకరించిన 9వ డివిజన్ అధ్యక్షుడు కస్తూరి నవీన్, డివిజన్ కార్య వర్గ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## 108 వాహనంలోనే ప్రసవం



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండలం కొంకపాక గ్రామంలో పురిటి నొప్పులతో బాధపడుతున్న హేమలతను 108 కు ఫోన్ చేయగా హాస్పిటల్ కు తీసుకెళ్తున్న క్రమంలో మార్గమధ్యంలో అంబులెన్స్ లో ప్రసవించి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అంబులెన్స్ లో ప్రాథమిక చికిత్స నిమిత్తం హేమలతను సీకేఎం హాస్పిటల్ కు తల్లి బిడ్డలను అప్పగించగా తల్లి బిడ్డ క్షేమంగానే ఉన్నారు. అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ రాజేంద్రప్రసాద్, పైలెట్ రవీందర్ లకు పేషంట్ కుటుంబసభ్యులు కృత్ఞతలు తెలిపారు.

## అస్తవ్యస్తంగా విద్యుత్ కార్యాలయం



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండల కేంద్రంలోని విద్యుత్ (సబ్ స్టేషన్) కార్యాలయం చెత్తకుప్పలా మారిందని బహుజన సంక్షేమ సంఘం బీఎస్ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మొగ్గం సుమన్ అన్నారు. మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ కార్యాలయంలోని స్టోర్ రూమ్ పూర్తిగా డంపింగ్ యార్డ్ ల మారిందని ఈ సందర్భంగా అన్నారు. సబ్ స్టేషన్ కార్యాలయంలో స్టోర్ రూముకు డోర్స్ లేకపోవడం, ఎక్కడి వస్తువులు అక్కడ చిందర వందరగా పడేయడం ఆ రూమ్ లోకి పాములు విషపురుగులు రావడం ఆ పరిసరాలను పట్టించుకోకపోవడం సబ్ స్టేషన్ విద్యుత్ అధికారుల పని తీరుకు నిదర్శనమని వాపోయారు. సబ్ స్టేషన్ బిల్డింగ్ అస్తవ్యస్తంగా పాడుబడ్డ బిల్డింగ్ లా ఉన్నప్పటికీ సంబంధిత ఏఈ ఇతర అధికారులు ఎవరు పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. సబ్ స్టేషన్ కార్యాలయంలో రాత్రి పగలు పనిచేసే ఆపరేటర్స్ కు వచ్చిపోయే ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. ఇకనైనా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా సబ్ స్టేషన్ పరిస్థితులను, స్థితిగతులను పట్టించుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు.

## ఎల్లారెడ్డిపల్లిలో హనుమాన్ చిన్న జయంతి వేడుకలు



**వరంగల్ వాయిస్, వెంకటాపూర్ :** హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వేద పండితుడు వంశీకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో హనుమాన్ భక్తులు, గ్రామస్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు హనుమాన్ భక్తులు, గ్రామస్తులు ఆలయ పరిసరాలతో పాటు ఆలయాన్ని శు ద్ధి చేశారు. కాగా, హనుమాన్ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఈ కార్యక్రమంలో వేద పండితులతో పాటు హనుమాన్ భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దాస్యం వినయ్ భాస్కర్ ప్రత్యేక పూజలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని రామ్ నగర్ లో గల ప్రాచీన అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం మాజీ చీఫ్ విప్, భారత రాష్ట్ర సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమంతుడి స్వామి భక్తి, పోరాట శక్తి అందరికి ఆదర్శమని అన్నారు. విలువలకు నిలువెత్తు రూపం హనుమంతుడని కొనియాడారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో సుధీర్ కుమార్



**వరంగల్ వాయిస్, హసన్‌పర్తి :** హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం లోని హసన్ పర్తి మండలం ఎర్రగట్టు గుట్ట హనుమాన్ దేవాలయంలోజయంతి వేడుకల్లో వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఆత్మ చైర్మన్ కృష్ణమోహన్, బీఆర్ఎస్ పార్టీ హసన్ పర్తి మండల అధ్యక్షుడు బండి రంజనీ, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ అర్జున్, యూత్ నాయకులు సాయి, రాకేష్, అనిల్, సీనియర్ నాయకులు మురళీ, ప్రభాకర్, శోభన్, కిషన్, యుగేందర్, నరేష్, ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ ధీక్షా దారులు, భక్తులు పాల్గొన్నారు .

## పబ్లిక్ గార్డెన్ గేట్ ఓపెన్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్థానిక పోలీసు కమిషనరేట్ ఎదురుగా వారం రోజుల నుంచి మూతపడిన పబ్లిక్ గార్డెన్ గేటు మంగళవారం తెరుచుకుంది. వారం రోజుల నుంచి ఈ గేటును అధికారులు బంద్ చేశారు. దీంతో ఇబ్బందులు ఎదురుకొన్న వాకర్లు, శివాలయం వచ్చే భక్తులు వాకర్స్ ఇంటర్నేషనల్ 303 చీఫ్ కోఆర్డినేటర్ తడక కుమార స్వామి గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో తడక కుమారస్వామి గౌడ్ చొరవ తీసుకొని అధికారులతో చర్చలు జరిపి గేట్ తెరిపించారు. ఈ సందర్భంగా తడక కుమారస్వామి గౌడ్ మాట్లాడుతూ గేటు ఉదయం 4 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 10 గంటల వరకు తెరిచి ఉంటుందన్నారు. వాకర్లు, భక్తులు ఈ గేటు కు ఎదురుగా వాహనాలను నిలపకుండా, పక్కకు పార్క్ చేసుకోవాలన్నారు. కాగా, గేటును ఓపెన్ చేయించిన తడక కుమారస్వామి గౌడ్ కు పలువురు వాకర్లు, భక్తులు ధన్యవాదాలు తెలిపారు.

## విగ్రహ ప్రతిష్ఠాపనలో చల్లా ధర్మారెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** దామెర మండలం పులుకుర్తి గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి నూతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ భక్తాంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ వితరణ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఊకలలోని శ్రీ నాగ సుబ్రహ్మణ్య స్వామి ఆలయ ప్రధాన అర్చకుడు సముద్రాల సుదర్శనాచార్యులు జన్మదినం పురస్కరించుకొని ఆయన అభిమానులు వరంగల్ చౌరస్తాలో మూలికా సహిత మధుర పోషకలతో కూడిన మజ్జిగ వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగ దోషాలు, కాల సర్ప దోషాల ఫలితాలను తీసేసి వాటి నుంచి అద్భుతమైన ఫలితాలను ఇచ్చే విధంగా చేసి వారి ఆశీస్సులను అందజేస్తున్న అర్చకులు సముద్రాల సుదర్శనాచార్యులకు నాగ సుబ్రహ్మణ్య స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సముద్రాల సుదర్శనాచార్యులు వారి కుటుంబ సమేతంగా పాల్గొని వారి అభిమానులను అభినందించి ఆశీస్సులు అందజేశారు.

## గంగాదేవి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** మండలంలోని వెల్ది గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ గంగాదేవి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా మంగళవారం స్థాపిత హోమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవ కుల సంఘ పెద్దలు రాపాక వెంకటయ్య, నక్కల ఆశయ్య, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఇలబోని ఐలయ్య, కార్యదర్శి రాపాక శ్రీనివాస్, కోశాధికారి జక్కుల శ్రీనివాస్, సభ్యులు జక్కుల అశోక్, ఎలబోని సారయ్య, నక్కల ఉపేందర్, జక్కులరాజు, నక్కల యాదగిరి, కుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రఘువీర్ సేవలు అభినందనీయం



**వరంగల్ వాయిస్, బచ్చన్నపేట :** వృత్తిలో ప్రవృత్తిలో పవిత్ర రఘువీర్ సేవలు అభినందనీయమని, విద్యాసేవతో పాటుగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను వారు నిర్వహించిన తీరును ముఖ్యఅతిథిగా పాల్గొన్న బచ్చన్నపేట మండల విద్యాశాఖ అధికారి భగవాన్ కొనియాడారు. పేద విద్యార్థుల కోసం దాతల సహకారంతో లక్షలాది రూపాయలు విలువ గల ప్రోత్సాహకాలను అందించడంతో పాటుగా, తన సొంత మండలంలోని పలు గ్రామాలలో 40 దాకా బోరు బావులు తవ్వించారని తెలిపారు. తన స్వగ్రామంలో దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటైన మినరల్ వాటర్ ప్లాంట్ కోసం తన తండ్రి నరసింహస్వామి స్మృత్యర్థం స్థలాన్ని , భవనాన్ని నిర్మించి ఉచితంగా ట్రస్ట్ వారికి అందజేయడం జరిగింది. ఇలాంటి సామాజిక కార్యక్రమాలెన్నో నిర్వహించడం స్లాగనీయమని ఆయన సేవలను వక్తలు కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలోని జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూ మంగళవారం పదవీ విరమణ సభలో వక్తలెందరో పాల్గొని ప్రసంగించారు. తదనంతరం రఘువీర్ దంపతులను సన్మాన పత్రాలు, గజమాల, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంఈఓ భగవాన్, అతిథులుగా ఎంఎన్ఓ నరసింహ్మమూర్తి , కాంప్లెక్స్ హెచ్ఎం నీలం వేణు, ఏపీపీసీ చైర్మన్ మహేశ్వరి, పాఠశాల ఇంచార్జి హెచ్ఎం పద్మ, సన్మాన గ్రహీతలు పరవస్తు రఘువీర్ ప్రసూనా కుమారిలు, మాతృమూర్తి పుష్పమాల, విశ్రాంత ఉపాధ్యాయులు ఆంజనేయులు, రజిత-దామోదర స్వామి, శ్రీధర్ స్వామి-వకుళ, రవీందర్-హేమలత, విశ్వక్సేన్ -శృతి, విక్రమ్ -అమూల్య, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పరాంకుశం రఘు నారాయణ, పరాంకుశం వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నుంచి యువతను కాపాడుకుందాం




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** యువతను మత్తు పదార్థాలకు బానిస కాకుండా కాపాడుకుందామని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధ్వర్యంలో గంజాయి, కల్తీ కల్లు వినియోగం జరిగే అనర్థాలపై రూపొందిన వాల్ పోస్టర్‌ను జిల్లా ఎస్పీ మంగళవారం మహబూబాబాద్ జిల్లా టౌన్ పోలీస్ స్టేషన్ లో అధికారులతో కలిసి అవిష్కరించారు. రాష్ట్రంలో గంజాయితో పాటు కల్తీ కల్లు వినియోగం ద్వారా వ్యక్తులతో పాటు సమాజానికి జరిగే నష్టాన్ని తెలిపే రీతిలో రూపొందించిన ఈ వాల్‌పోస్టర్‌లో గంజాయి, కల్తీ కల్లు విక్రయాలకు పాల్పడితే ఫిర్యాదు చేయాల్సిన టోల్ ఫ్రీ నంబర్‌తో ఈ అవగాహన పోస్టర్లను రూపొందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి మహమ్మారి యువతను పట్టిపీడిస్తోంది. తద్వారా వారి జీవితాలు విచ్చిన్నం కావడంతో పాటు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురవుతున్నారని, గంజాయి నిర్మూలనకు ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా వుంచబడుతాయని తెలిపారు. అదే విధంగా మత్తు పదార్థాల కట్టడి కోసం పోలీస్ అధికారులు మరింత శ్రమించించాల్సిన అవసరం ఉందన్నారు. గంజాయి రహిత జిల్లా మనందరి లక్ష్యమని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమములో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, టాస్క్ ఫోర్స్ డీఎస్పీ గంద్రతి మోహన్, సైబర్ క్రైమ్ డీఎస్పీ, డీసీఆర్ బీ ఇన్ స్పెక్టర్ సత్యనారాయణ, మరిపెడ సీఐ హతిరం నాయక్, తొర్రూరు సీఐ సంజీవ, అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు



**వరంగల్ వాయిస్, రేగొండ :** మండలంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆకస్మిక పర్యటన చేశారు. రేగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మండలంలోని అభివృద్ధి పనులపై రివ్యూ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండలంలో తాగునీటి సరఫరాపై భవిష్యత్తులో ఎటువంటి లోపాలు తలెత్తకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న పనులను 50 రోజుల్లోగా పూర్తి చేయాలని అందుకు తగ్గట్టుగా ప్రణాళికను ఏర్పాటు చేసుకోవాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వారంలో రెండు రోజులు తప్పనిసరిగా పనులను పర్యవేక్షించి వాటి పురోగతిని ఫొటోలతో సహా జిల్లా గ్రూపులో పోస్ట్ చేయాలని సూచించారు. మండలంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మొక్కల సంరక్షణ, మొక్కలకు నీరు పోయుట, గతంలో నాటిన మొక్కల సంరక్షణ బాధ్యతలను పూర్తిస్థాయిలో పటిష్టంగా అమలు చేయాలని, నర్సరీలలో మొక్కల ఎదుగుదలకు కావలసిన జాగ్రత్తలు తీసుకొని, రాబోయే వర్షాకాలంలో మొక్కలు నాటుటకు అనుకూలంగా మొక్కల సంరక్షణ చేపట్టాలని ఆదేశించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రివ్యూ అనంతరం... చెంచుపల్లి, రావులపల్లె, గ్రామాలను సందర్శించారు. అ గ్రామ ప్రజలతో త్రాగునీటి సరఫరాపై అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో ఎక్కడా కూడా నీటి నివారణ ఎద్దడి తలెత్తకుండా నిరంతరాయంగా త్రాగునీటి సరఫరా చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కె. శామ్యూల్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంకటేశ్వర రావు, గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీఓ, జమీర్ పాషా పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**వరంగల్ వరంగల్, పర్వతగిరి :** మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుంచి సుమారు 50 మందిని కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి వర్ధన్నపేట శాసనసభ్యుడు కేఆర్ నాగరాజు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో జడ్పీ కోఆప్షన్ మెంబర్ ఎండీసర్వర్, మాజీ ఉప సర్పంచ్ మండల గౌడ సంఘం అధ్యక్షుడు రంగు జనార్దన్ , మ్యాంక తండా బీఆర్ఎస్ యూత్ నాయకుడు ధరావత్ రాజేందర్, వార్డ్ మెంబర్లు వాసు వీర్య, సురేష్, వెంకన్న, రాములు, దేవిష, మోత్య తండా గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామావత్ డిపూల నాయక్ తో పాటు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, మైనారిటీ నాయకులు మహమ్మద్ చోటు, మండల ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీలో చేరిన అందరికీ న్యాయం చేస్తాం

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో భూపాలపల్లి శాసనసభ్యుడు గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుంచి వెయ్యి మంది నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికి భూపాలపల్లి శాసనసభ్యుడు జీఎస్సార్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి నాయకుడు, కార్యకర్త కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేయాలన్నారు. నేను భూపాలపల్లి శాసనసభ్యుడిగా కొత్త పాత తేడా లేకుండా ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. సమయం వచ్చినప్పుడు అవకాశాన్ని బట్టి అందరికీ న్యాయం జరిగేలా పనిచేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా మన పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యను అధిక మెజార్టీతోగె లిపించి తద్వారా నియోజకవర్గానికి ఇంకా ఎక్కువ నిధులు తీసుకొచ్చుకునే విధంగా మీ అందరి సహాయ సహకారాలు కావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉమ్మడి రేగొండ మండలంలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన పీఏసీఎస్ చైర్మన్ రేగొండ నడిపెల్లి విజ్జన్ రావు, జడ్పీటీసీ రేగొండ సాయిని విజయ ముత్యం, రేగొండ మండల అధ్యక్షుడు మటికే సంతోష్, ఎంపీటీసీ దమ్మన్నపేట ఐలు శ్రీధర్, ఎంపీటీసీ కొడవటంచ ఎర్రబెల్లి రవీందర్, ఎంపీటీసీ నిజాంపల్లి సందెల స్వప్న-రాంబాబు, మాజీ సర్పంచ్ జగ్గయ్య పేట పాతపెల్లి సంతోష్, మాజీ సర్పంచ్ రామ్మన్నగూడెం కామిడి పద్మ -కొమురారెడ్డి, మాజీ సర్పంచ్ కోనరావుపేట లింగంపెల్లి శ్వేత -రాజు, మాజీ సర్పంచ్ దామరాంచపల్లి బండి కిరణ్, మాజీ చైర్మన్ కొడవటంచ దేవాలయం కొలుగురి రాజేశ్వర్ రావు, మాజీ సర్పంచ్ కొడవటంచ పబ్బ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రాయపల్లె నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ చిన్నకోడేపాక గుండు సదానందం, అధ్యక్షుడు చెన్నాపూర్ తోట అశోక్, అధ్యక్షుడు జగ్గయ్య పేట అమ్ముల రాజయ్య, అధ్యక్షుడు రామగుండాలపల్లి చిట్టీరెడ్డి సతీష్ రెడ్డి, మండలం యూత్ అధ్యక్షుడు బైకాని సదానందం, బీఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షుడు రూపిరెడ్డిపల్లి శ్రీధర్ల రవి, మొగుళ్లపల్లి మండలం నుంచి సంపెల్లి నర్సింగరావు తో పాటు సుమారు 1000 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఓబీసీ అధ్యక్షుడు కత్తి వెంకటస్వామి, వరంగల్ జిల్లా డీసీసీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, ఎన్ఎస్ఆర్ సంస్థల అధినేత సంపత్ రావు, రేగొండ ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మోడం ఉమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మేకల భిక్షపతి, రేగొండ ఎంపీటీసీ సభ్యులు మైస సుమలత భిక్షపతి, జిల్లా నాయకులు గుంటోజు కిష్టయ్య, పతి ప్రభాకర్, కోటంచ ఆలయ కమిటీ చైర్మన్ భిక్షపతి, చిగురు మామిడి కుమారస్వామి, పొనగంటి వీరబ్రహ్మం, ఉమ్మడి మండల యూత్ అధ్యక్షుడు కనకం రమేష్, రేగొండ మాజీ ఎంపీటీసీ సభ్యులు పట్టెం శంకర్, గంజి రజినీకాంత్, జిల్లా, మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ అభిమానులు, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



**వరంగల్ వాయిస్, నడికూడ :** పరకాల నియోజకవర్గం నడికూడ మండలం ధర్మారం గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ తో పాటు 50 మంది బీఆర్ఎస్ నాయకులు నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన మోసాలను భరించలేక పరకాల నియోజకవర్గం ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ అభివృద్ధికి కృషి చేస్తున్నాడని గ్రహించి బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కడియం కావ్యంను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గోల్కొండ సదానందం, నడికూడ మండల ప్రధాన కార్యదర్శి డా.మలహాల్ రావు, రాయపర్తి ఎంపీటీసీ పర్నెం శ్రీలత మల్లారెడ్డి, ధర్మారం గ్రామ కమిటీ అధ్యక్షుడు గడల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్ల చిన్ని, నడికూడ మండల సమన్వయ కమిటీ పెద్దబోయిన రవీందర్, చర్లపల్లి గ్రామ సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శనిగరపు వీరేషం, బొట్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనలో పెసరు విజయ్ చందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, దామెర :** మండలంలోని పులుకుర్తి గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని ఆంజనేయస్వామిని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ జిల్లా చైర్మన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, హుజురాబాద్ నియోజకవర్గం ప్రభారి డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి అభిషేక పూజాదులు నిర్వహించి ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ ఆలయ కమిటీ అధ్యక్షుడు మెంతుల రాజు, పెరుక సత్యం, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గన్ను సతీష్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు పెంచాల జగన్, యువ మోర్చా జిల్లా కోశాధికారి సూర చందర్, పెరుక శీను, పెరుక వేణు, ఈదునూరి పవన్, ఈదునూరి రాకేష్, ఆలయ కమిటీ పాల్గొన్నారు.

# అరూరి రమేష్ గెలవాలని ప్రత్యేక పూజలు



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం తొర్రూరు పట్టణంలో స్థానిక పాటిమీద హనుమాన్ మందిరం వద్ద బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ గెలుపు వరంగల్ పార్లమెంట్ సమగ్రాభివృద్ధికి నాంది అని తెలిపారు. బీజేపి అభ్యర్థి అరూరి రమేష్ ను గెలిపిస్తే మోడీ సహకారంతో వరంగల్ పార్లమెంట్ అభివృద్ధికి అత్యధిక నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేసే సదవకాశం ఉంటుందని తెలిపారు. గుంటూర్ కోడలు కావ్య నజిరుద్దీన్ కావాలో, స్థానికుడు ఓరుగల్లు ముద్దు బిడ్డ అరూరి రమేష్ కావాలో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. దేశం మొత్తం బీజేపీ హవా -మోడీ హవా కొనసాగుతోంది అని, ఈసారి ఖచ్చితంగా 400పైగా సీట్లు గెలిచి మోడీ ముచ్చటగా మూడోసారి ప్రధాని కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అరూరి గెలుపు కోసం బీజేపీ శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా, మండల నాయకులు గడల శేఖర్, గట్ల భరత్, చలువాది సత్యనారాయణ, రాయపురం రాజకుమార్, కాగు నవీన్, జలగం రవి, గంధం రాజు, విజయ్ కుమార్ , శ్రీనివాస్ చారి, కుమ్మరికుంట్ల శివ, శ్రీనాథ్, శ్రీనివాస్, హరీష్, శివసాయి, సిద్ధు, మనోజ్, శోభన్, సాయి వివేక్, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని శవం లభ్యం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ములుగు రోడ్డు పరిధిలోని పెద్దమ్మ గడ్డ అజారా హాస్పిటల్ దగ్గర కొత్తగా నిర్మిస్తున్న ఇంటి వద్ద గుర్తుతెలియని ఆడ శవం లభించింది. సుమారు 40 నుంచి 45 వయసు గల ఆడ శవం కనిపించింది. మృతురాలి శరీరం పైన బ్లూ కలర్ చీర, పింక్ కలర్ జాకెట్ ధరించి ఉన్నది. ఎత్తు ఐదున్నర అడుగులు ఉంటుందని వివరాలు తెలిసినవారు హనుమకొండ పోలీస్ స్టేషన్ 87126 85113, 87126 85002 నంబర్లకు ఫోన్ చేయాలని లేదా సంప్రదించాలని హనుమకొండ ఇన్ స్పెక్టర్ సతీష్ తెలిపారు.

## జన జాతర సభను విజయవంతం చేయండి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఈనెల 24న మడికొండలో జరగనున్న జన జాతర సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరవుతున్న భారీ బహిరంగ సభకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నాయకత్వంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, రేవంత్ రెడ్డి అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయగలరని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రావుల వెంకట రమేష్ గౌడ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం గోపాల్ పూర్ 56వ డివిజన్ సర్దార్ సర్వాయి పాపన్న జంక్షన్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వరంగల్ పార్లమెంటరీ అభ్యర్థి కడియం కావ్య గెలుపుకై అందరూ కృషి చేయాలన్నారు. ప్రతి గ్రామం, మండలం, డివిజన్ నుంచి ప్రజలను తరలించేందుకు కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఎస్సై నరేష్




**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో అండర్ బ్రిడ్జి వద్ద స్థానిక లక్ష్మీ వైన్స్, సంధ్య వైన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్సై దూదిమెట్ల నరేష్ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, సంధ్య వైన్స్ యాజమాన్యం గర్వాంధుల అశోక్ గౌడ్, ఎరోళ్ల శ్రీనివాస్ గౌడ్ , గర్వాందుల అనిల్ గౌడ్, బాల్నే నరేష్ గౌడ్, వెల్ది మాజీ సర్పంచ్ కొయ్యడ మల్లేష్, సీపీఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి, కంచనపల్లి పీఏసీఎస్ చైర్మన్ చీమలపాటి రవీందర్, సాయి నవీన్, సంతోష్, ద్యావర యాకయ్య, మర్కాల వెంకట్ రెడ్డి, సాయి రెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మరాఠి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఓటింగ్ శాతాన్ని పెంచాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** యువత దేశానికి వెన్నుముకని పోలింగ్ రోజున నిర్లిప్తతో ఉండి ఓటు వేయకపోవడం ప్రజాస్వామ్యానికి హానికరమని, తాము ఓటు వేయడమే కాకుండా పదిమందికి ఓటు ప్రాముఖ్యత తెలిపి వారిచే ఓటు వేయించాలని ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ అన్నారు. నగరంలో ఓటింగ్ శాతాన్నిపెంచటానికి తాను నిర్వహిస్తున్న ఓటర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం బాలసముద్రంలోని జిల్లా గ్రంథాలయంలో, గ్రంథపాఠకులకు, ఉద్యోగార్థులకు అవగాహన కల్పించారు. వచ్చే నెల 13న జరిగే ఎన్నికలలో తప్పక ఓటు వేయి యువశక్తిని చాటాలని ఆయన అన్నారు. “గర్వంగా ఓటు వేసి హుందాగా వేలిపై చుక్క చూపించాలని” ఆయన విద్యార్థులను కోరారు. అనంతరం విద్యార్థులు ఓటు విలువ తెలిపే ప్లకార్డులు ప్రదర్శించి ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ పురుషోత్తం, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కల్కిలో అశ్వత్థామగా అమితాబ్



మహాభారతంలోని ఒక పాత్ర అశ్వత్థామ. సప్త చిరంజీవులుగా పేరుగాంచిన అశ్వత్థామ, బలిచక్రవర్తి, వ్యాస మహర్షి, హనుమంతుడు, విభీషణుడు, కృపాచార్యుడు, పరశురాముడులలో అతను ఒకడు. ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందుతున్న సైన్స్ ఫిక్షన్ మూవీ 'కల్కి 2898 ఏడీ' ఇందులో ప్రముఖ నటుడు అమితాబ్ బచ్చన్ అశ్వత్థామగా కనిపించనున్నట్లు తెలుపుతూ ఆయన పాత్రను పరిచయం చేసింది. శరీరంపై గాయాలతో, చిరిగిన వస్త్రాలు కట్టుకుని అమితాబ్ కనిపించారు. ఒక షాట్‌లో యంగ్ అమితాబ్ నుదుటిపై మణి కనిపిస్తుంది. 'ద్వాపర యుగం నుంచి దశావతారం కోసం ఎదురు చూస్తున్నా. ద్రోణాచార్య తనయుడు అశ్వత్థామని..' అని అమితాబ్ చెప్పడంతో ఇంతకీ ఎవరాయన అని నెటిజన్లు గూగుల్‌లో తెగ వెతికేస్తున్నారు.



# ఆలస్యానికి ఎవరు కారణం ?



'లైగర్'తో పూరి భారీ డిజాస్టర్ తన ఖాతాలో వేసుకున్నారు. అయినా రామ్ అతనితో సినిమా చెయ్యడానికి రెడీ అయ్యారు. 'ఇస్మార్ట్ శంకర్'కు కొనసాగింపుగా 'డబుల్ ఇస్మార్ట్' మొదలుపెట్టారు. టాలీవుడ్‌లో సినిమా ప్రారంభం రోజే విడుదల తేదీ ప్రకటించే ఏకైక దర్శకుడు పూరి. అత్యంత వేగంగా సినిమా పూర్తి చేసే ఆయన ఈ చిత్రాన్ని పూర్తి చేయడానికి చాలా టైమ్ తీసుకుంటున్నారు. అయితే అందుకు కారణం రామ్ అని రూమర్స్ మొదలయ్యాయి. 'డబుల్ ఇస్మార్ట్' షూటింగ్ ఆగడానికి రామ్ రీజన్ అని, రెమ్యూనరేషన్ ఇస్తే గానీ మిగతా షూటింగ్ చెయ్యనని పట్టుబట్టినట్లు పుకార్లు షికారు చేస్తున్నాయి. అయితే అసలు విషయం అది కాదని, మ్యాటర్ వేరే ఉందని ఇన్ సైడ్ వర్గాలు చెబుతున్నాయి. 'డబుల్ ఇస్మార్ట్'కు ఇంత రెమ్యూనరేషన్ అని ముందు మాట్లాడుకున్నా హీరోకి టోకెన్ అడ్వాన్స్ తప్ప ఇంకేమీ ఇవ్వలేదని సమాచారం. అయినా డబ్బుల కోసం చూడకుండా రామ్ షూటింగ్ దాదాపుగా పూర్తి చేశారు. నిర్మాతలపై భారం తగ్గించడానికి ప్రాఫిట్ షేరింగ్ బేసిస్ మీద 'డబుల్ ఇస్మార్ట్' చెయ్యడానికి అంగీకరించాడట. ఇది అసలు మ్యాటర్ అని ఇన్సైడ్ వర్గాల నుంచీ సమాచారం. అయితే షూటింగ్ ఆగడానికి వేరే కారణాలున్నాయని తెలుస్తోంది. ప్రస్తుతం మార్కెట్ అంత బాగోలేదు. డిజిటల్, శాటిలైట్ రైట్స్ ఊపు ఇంతకు ముందు ఉన్నట్లు ఇప్పుడు లేదు.

'డబుల్ ఇస్మార్ట్' షూటింగ్ ఆగడానికి హీరో రామ్ కారణమని, రెమ్యూనరేషన్ ఇస్తే గానీ మిగతా షూటింగ్ చెయ్యనని పట్టుబట్టి కూర్చున్నాడని, కొద్ది రోజులుగా నెట్టింట వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. రామ్ ఇలా చేశాడా అంటూ..ప్రస్తుతం టాలీవుడ్‌లో ఇదే హాట్ టాపిక్‌గా మారింది. రామ్ పోతినేని, పూరి జగన్నాథ్ కాంబినేషన్లో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' ఎంతటి భారీ విజయాన్ని అందుకుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇండస్ట్రీ, ట్రేడ్ వర్గాలు ఆ స్థాయి విజయం సాధిస్తుందని ఊహించలేదు. దర్శకుడు పూరి జగన్నాథ్ 'టెంపర్' తర్వాత తీసిన ఏ సినిమా కూడా సరిగా ఆడలేదు. టెంపర్ తర్వాత వరుస ఫ్లాపులు ఉన్నా, అతని కమిట్‌మెంట్ మీద రామ్ నమ్మకం ఉంచారు. అయితే అతని నమ్మకం వమ్ము కాలేదు. ఇస్మార్ శంకర్‌తో రామ్‌కి బ్లాక్‌బస్టర్ ఇచ్చారు. ఆ తర్వాత



# ఐమ్యాక్స్ 3డీ ఫార్మాట్‌లో జై హనుమాన్

తేజ సజ్జ కీలక పాత్రలో ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో రూపొందిన సూపర్ హీరో ఫిల్మ్ 'హను-మాన్'. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని నమోదు చేసింది. ఇప్పుడు ఈ మూవీకి కొనసాగింపుగా 'జై హనుమాన్' రాబోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే స్క్రిప్ట్ పనులు పూర్తవగా, త్వరలోనే ఈ మూవీ సెట్స్‌పైకి వెళ్లనుంది. మంగళవారం హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా దర్శకుడు ప్రశాంత్ వర్మ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. 'జై హనుమాన్' మూవీని ఐమ్యాక్స్ 3డీ ఫార్మాట్‌లో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. అంతేకాదు, ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో వచ్చే ప్రతీ సినిమానూ ఐమ్యాక్స్ 3డీ వెర్షన్‌లోనే తీసుకురానున్నట్లు తెలిపారు. నిప్పులు కక్కుతున్న డ్రాగన్ ఎదురుగా హనుమాన్ నిలబడి ఉన్న పోస్టర్‌ను పంచుకున్నారు. ఇప్పటివరకూ చైనా మూవీలకే పరిమితమైన డ్రాగన్ కాన్సెప్ట్ ఇప్పుడు ఇండియా సినిమాలోనూ అలరించనుంది. మరోవైపు సీక్వెల్‌లో నటించే నటీనటుల ఎంపిక పక్రియను కూడా ప్రశాంత్‌వర్మ వేగవంతం చేశారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందిస్తున్న చిత్రం కావడంతో బాలీవుడ్‌కు చెందిన పలువురు నటీనటుల పేర్లను పరిశీలిస్తున్నారు. 'హను-మాన్' పూర్తిగా బడ్జెట్ పరిమితుల మధ్య తీసినా క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీ పడలేదు. ఇంత తక్కువ బ్జడెట్ అద్భుతమైన అవుట్‌పుట్ ఇచ్చారంటూ విమర్శకులు సైతం టీమ్‌ను మెచ్చుకున్నారు. రాబోయే 'జై హనుమాన్'కు ఆ ఇబ్బంది లేదు. దీంతో తొలి భాగాన్ని మించి ఉండేలా సినిమా తీయాలని ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. అదే సమయంలో భారతీయ ప్రేక్షకులకు చక్కటి సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందులోభాగంగానే ఐమ్యాక్స్ 3డీ వెర్షన్ కాన్సెప్ట్‌ను తీసుకొచ్చారు. తాజా ప్రకటనతో సీక్వెల్‌పై మరిన్ని అంచనాలు పెరిగాయి.




# 'ఆ ఒక్కటీ అడక్కు' ట్రైలర్ విడుదల

స్నేహితులైన టాలీవుడ్ హీరోలు అల్లరి నరేశ్, నాని 'ఆ ఒక్కటీ అడక్కు' ట్రైలర్ విడుదల వేడుకలో సందడి చేశారు. నరేశ్ హీరోగా నూతన దర్శకుడు మల్లి అంకం తెరకెక్కించిన చిత్రమిది. ఫరియా అబ్దుల్లా హీరోయిన్. మే 3న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ఈవెంట్‌కు నాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నరేశ్ ఎక్కువగా తన చిత్రాల ఈవెంట్లకు నన్ను రమ్మని అడగడు. ఈ సినిమాకి పిలిచాడంటే అది తన మనసుకు ఎంత దగ్గరైందో అర్థమైంది. ఈ సినిమా టైటిల్‌తోనూ తనకు ఎమోషనల్ కనెక్షన్ ఉంది. నరేశ్‌ని కామెడీ నుంచి కాస్త బ్రేక్ తీసుకోమని ఒకానొక సమయంలో పట్టుబట్టా. తను ప్రతిభావంతుడు. అలాంటివాడు విభిన్న నేపథ్య కథల్లో నటిస్తే బాగుంటుందనే ఉద్దేశంతోనే అలా చెప్పా. కానీ, ఇప్పుడు ఈ సినిమా ట్రైలర్ చూశాక 'ఇతడి కామెడీని నేను మిస్ అయ్యానా?' అని అనిపించింది. ఇతర జానర్ చిత్రాల మధ్యలో హాస్య ప్రధాన సినిమాలు ప్లాన్ చేసుకో అని నాని నరేశ్‌కు సూచించారు. అభిమానులు 'జెర్సీ' సీక్వెల్ గురించి అడగ్గా.. 'జెర్సీలో నా పాత్ర పూర్తయింది కదా. జెర్సీ 2 ఎవరితో చేస్తారో చేసుకోండి' అంటూ నవ్వులు పూయించారు. నరేశ్ మాట్లాడుతూ.. అన్ని విభాగాల వారు కష్టపడి, ఇష్టపడి చేసిన సినిమా ఇది.



చాలాకాలం తర్వాత కామెడీ ఫిల్మ్‌తో మీ ముందుకొస్తున్నా. ఈ వేసవిలో మిమ్మల్ని తప్పకుండా నవ్విస్తా అని అన్నారు. 'సుడిగాడు' సీక్వెల్ వచ్చే ఏడాదిలో విడుదలయ్యే అవకాశాలున్నాయని చెప్పారు.



# మానుకోట బీఆర్ఎస్‌లో వర్గపోరు

**ఎన్నికల సన్నాహక సమావేశంలో బయటపడ్డ విబేధాలు**

**హాట్ టాపిక్‌గా మారిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ వ్యాఖ్యలు**

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మహబూబాబాద్ లోకసభ నియోజకవర్గ బీఆర్ ఎస్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మరోసారి విబేదాలు బయటపడ్డాయి. మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాటలు హాట్ టాపిక్ గా మారాయి. ఎంపీ కవిత కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కొంత మంది బీఆర్ ఎస్ నాయకులు తల్లి పాలు తాగి రొమ్ము గుద్దిన విధంగా లోక్ సభ ఎన్నికల్లో జరగొద్దంటూ సూచించారు. దీంతో అదే వేదికపైనున్న ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు ఫైర్ అయ్యారు. తల్లి పాలు తాగి రొమ్ము గుద్దింది ఎవరంటూ నిలదీశారు. దీంతో శంకర్ నాయక్ కూడా ఏ మాత్రం తగ్గకుండా చూసుకుందామంటే చూసుకుందామంటూ హెచ్చరించారు. మాకు చాతకాక కాదు..మేం రెడీ అనడంతో అక్కడ ఘర్షన వాతావరణం నెలకొంది. కార్యకర్తలు కూడా రెండుగా విడిపోయి ఎవరి నాయకుడికి వారు మద్దతు పలుకడంతో పరిస్థితి విషమించింది. దీంతో అదే వేదికపైనున్న బీఆర్ ఎస్ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత స్పందించి శంకర్ నాయక్ చేతిలో ఉన్న మైక్ ను లాక్కున్నారు. ఉద్రిక్తతను తగ్గించేలా జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. దీంతో ఆమె గొంతుకకు కార్యకర్తలు సైతం గొంతు కలిపారు. అయినప్పటికీ శంకర్ నాయక్, రవీందర్ రావు ఎవరూ తగ్గకపోవడంతో కవిత ఇరువురిని సముగదాయించి సమావేశం సజావుగా నిర్వహించేందుకు కృషి చేశారు.

### ప్రశ్నించే గొంతుక..

ప్రశ్నించే గొంతుకను గెలిపించి చట్ట సభకు పంపించాలని బీఆర్ ఎస్ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు వాళ్ల మీద నమ్మకం లేకనే హామీలను అమలు చేస్తామంటూ దేవుళ్ళపై ప్రమాణాలు చేస్తున్నారని దుయ్య బట్టారు. బీజేపీ వాళ్ళు దేవుడి పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నారని ఎద్దేవా చేశారు. భారాసా రైతలను, మేం అమలు చేసిన సంక్షేమ పథకాలను నమ్ముకొని, ప్రజల ఆశీస్సులతో ఓట్లు అడుగుతున్నామని, ఓ మహిళగా, ఆడబిడ్డగా ఆశీర్వదించి ఓట్లు వేసి గెలిపించాలన్నారు. నామినేషన్ ప్రక్రియలో రాజ్యాసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు సత్యావతి రాథోడ్, తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, రెడ్యానాయక్, పెద్ది సుదర్శన్ రెడ్డి, హరిప్రియ, రేగా కాంతరావు, జడ్పీ చైర్ పర్సన్ భిందు, బడే నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభను విజయవంతం చేయాలి

**కడియం కావ్యను గెలిపించాలి**

**స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహించనున్న వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ భారీ భహిరంగ సభను విజయవంతం చేయాలనీ మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. ఈ సభకు టీపీసీసీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు ఆయన వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సీఎం సభ షెడ్యూల్ ను విడుదల చేశారు. బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు మడికొండ ఈనాడు ఆఫీస్ ఎదురుగా లక్ష మందితో భారీ భహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ భారీ భహిరంగ సభలో సీఎంతో పాటు జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి జిల్లా మంత్రులు కొండా సురేఖ, సీతక్క, ఎన్నికల పరిశీలకులు మంత్రి శ్రీధర్ బాబు, పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి రేవూరి ప్రకాష్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్లు హాజరువనున్నట్లు తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యకు మద్దత్తుగా సుమారు లక్ష మంది పాల్గొననున్నట్లు తెలిపారు. సభకు తరలి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. బీజేపీ 10ఏళ్ళు ప్రభుత్వంలో ఉండి తెలంగాణకు ఎం చేసారో చెప్పడం లేదు, రేపు గెలిస్తే ఎం చేస్తారో చెప్పకుండా వ్యక్తి గత విమర్శలు, వ్యక్తిగత దాడులు చెస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమష్ఠి కృషి, ప్రజల ఆశీర్వాదంతో మే 13న జరిగే లోక్ సభ ఎన్నికలలో రెండు లక్షలపైచిలుకు ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ఘన విజయం సాధించబోతున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరగనున్న వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ భారీ భహిరంగ సభను నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలనీ మరోసారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా లలితా త్రిపుర సుందరీ దేవి విగ్రహా ప్రతిష్ఠాపనోత్సవం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ 56 వ డివిజన్ జవహర్ కాలనీ రోడ్డు సురేంద్రపురి కాలనీలోని దేవాలయంలో మంగళవారం శ్రీ గణపతి, సుబ్రహ్మణ్యేశ్వర సహిత లలిత త్రిపుర సుందరీ దేవి ప్రతిష్ఠాపన మహోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. రిత్వికులు ఉదయం గణపతి పూజ, శాంతి మంత్ర పఠనం, యాగశాల ప్రవేశం, ఆవాహిత దేవత పూజలు, హారతి మంత్రపుష్పాన్ని భక్తి ప్రపత్తులతో జరిపించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ వడ్డేపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి కొప్పుల సుధాకర్ రెడ్డి, కోశాధికారి పూర్ణోజ్ గణేష్, ఉపాధ్యక్షులు గోలి గోపాల్ రెడ్డి, సహాయ కార్యదర్శి బొమ్మగాని కార్తీక్, డైరెక్టర్లు బానోతు వెంకన్న, గడ్డం వెంకట్రాజం, గోరంటల రమేష్, తోట రమేష్, నరెడ్ల శ్రీధర్, బొమ్మ కంటి నవీన్, డింగరి రఘురాం, గౌరవ సలహాదారులు చింతల ఫణి వెంకటరామిరెడ్డి, డాక్టర్ మంద శ్రీనివాస్, ముప్పిడి చంద్రసేనారెడ్డి, వట్టె బుచ్చిరెడ్డి, సిరిమల్ల మహాదేవ్, మెండు సాంబశివుడు, గండి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

**వరంగల్ వాయిస్, వరంగల్ :** హనుమాన్ జయంతి సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం, రంగశాయిపేట్ మహంకాళి దేవస్థానం నుండి హన్మకొండ పద్మక్షి అమ్మవారి దేవాలయం వరకు సాగే వేలాది మందితో బైక్ ర్యాలీ హనుమాన్ శోభాయాత్రలో రాధా మనోహర్ దాస్ తో కలిసి పాల్గొన్న బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్. అనంతరం జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ గారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ దేశ హిందూత్వాన్ని , మన సనాతన ధర్మాన్ని, మన అస్తిత్వాన్ని, భారతీయతను, జాతీయవాదానన్ని పరిరక్షించుకోవాలి అంటే, ఐక్యత చాటలంటే శోభయాత్రలు చేయాలన్నారు. ఈసారి నిర్వహించే బజరంగ్ దళ్ శోభాయాత్రకు ఓ ప్రత్యేకత ఉందని 2004వ సంవత్సరంలో కేవలం 26 ద్విచక్ర వాహనాలతో ప్రారంభమైన హనుమాన్ జయంతి బైక్ ర్యాలీ నేడు మహాసంద్రమై వేల బైకులతో హిందూ యువ సైనికులు ర్యాలీలో పాల్గొనడం విశేషమని 2004లో ప్రారంభమైన హనుమాన్ జయంతి కార్యక్రమాలు రెండు దశాబ్దాలు పూర్తిచేసుకుని మూడో దశాబ్దంలోకి అడుగుపెట్టడం సంతోషకరమని హనుమంతుడికి ప్రీతిపాత్రమైన దైవం శ్రీరాముడు 500 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత అయోధ్యలో భవ్యమైన రామ మందిరం నిర్మించడం కూడా ఇదే సంవత్సరం జరగడం యాదృచ్ఛికం. ఈ సంవత్సరం అయోధ్యలో రామ మందిరం ప్రారంభం,యాత్ర ప్రారంభమై రెండు దశాబ్దాలు పూర్తి చేసుకొని మూడు దశాబ్దంలోకి అడుగుపెట్టడం ఇలా రెండు ఘట్టాలు ఒకేసారి కలిసి రావడంతో కార్యకర్తల ఆనందానికి అవధుల్లేవుని ఆనందం వ్యక్తం చేశారు. ఈ శోభయాత్రలో నలుమూలల నుండి వేలాది మంది భక్తులు యువకులు కాషాయం జెండాలు చేతిలో పట్టుకొని జై శ్రీరామ్ జై జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ బ్యాండ్ మేళాలు డీజే పాటలతో నృత్యాలతో శోభయాత్ర కన్నుల పండుగగా సాగింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com